

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 193 | పేజీలు 13 | వెల 4/- | శుక్రవారం 11 జూలై 2025


# విద్యే భవితకు బాట!

## - విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దడంలో గురువులదే కీలక బాధ్యత

- గురుపౌర్ణమికి గిన్నీస్ స్థాయి పేరెంట్ టీచర్ మీటింగ్
- 2.28 కోట్ల మందితో వైభవం
- ప్రభుత్వ బడులు.. ప్రైవేట్ పాఠశాలలతో పోటీకి సిద్ధం
- తల్లికి వందనం పథకంతో విద్యకు కుటుంబ శక్తి పునాది
- ఉపాధ్యాయుడిగా మారిన సీఎం
- వనరులపై విద్యార్థులకు బోధన
- తల్లి పేరుతో మొక్కలు
- 12 డీఎస్సీలు, 1.66 లక్షల ఉపాధ్యాయ పోస్టులు నియామకాల్లో చరిత్ర
- మధ్యాహ్న భోజనంలో విద్యార్థులతో సీఎం, మంత్రి
- ఆహార నాణ్యతపై శ్రద్ధ
- 'డ్రగ్స్ వద్దు బ్రో' నినాదంతో విద్యార్థుల్లో చైతన్యం
- విద్యార్థి కిట్లు.. ఫోటోలు లేని నిష్కలంక సంకేతం
- విద్యాశాఖలో ఏటా మార్పులు

>>>2లో..




విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే బాధ్యత గురువులదే" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పాఠశాలలు ఆధునిక దేవాలయాలని వర్ణిస్తూ, జ్ఞానమే శక్తి అని చెబుతూపుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు జెడ్పీ పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌కి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఆత్మీయంగా మమేకమయ్యారు. విద్యార్థుల ఆశయాల సాధనకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను, తల్లి తండ్రుల భాగస్వామ్యాన్ని వివరించారు.

- సమర్థ పాలనకు నిదర్శనం
- పుట్టపర్తిలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

# పీ4 ఉద్యమానికి ఊపిరి

## - 18న 18 వేల మంది మార్గదర్శులతో సీఎం చంద్రబాబు కీలక భేటీ!

మార్గదర్శి–బంగారు కుటుంబం

- ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలతో ప్రత్యక్ష భేటీకి సీఎం సిద్ధం
- మార్గదర్శులు.. లక్షల కుటుంబాలకు ఆశాకిరణం
- పీ4 లక్ష్యాలను వివరించి మరిన్ని భాగస్వాములను చేర్చే ప్రణాళిక
- పేదల పట్ల అంకితభావం
- ప్రభుత్వ ప్రణాళికలకు నూతన దిక్సూచి
- పీ4-జీరో పావర్టీపై సమీక్షలో సీఎం చంద్రబాబు

4

# ప్రకాశం జిల్లాలో బాలుడి మృతి

## - సీఎం విచారం

4

- డ్రోన్లు, జాగిలాలతో సెర్చ్.. చివరికి విషాదాంతం
- అంగన్‌వాడీ సిబ్బంది నిర్లక్ష్యంపై దర్యాప్తు చేయాలని సీఎం ఆదేశం
- నిఘా లోపాలపై సీఎం ఆరా

# ఫోటో జర్నలిస్టుపై దాడి

- శివకుమార్‌కు సీఎం చంద్రబాబు పరామర్శ
- వైసీపీ రౌడీల దాడిలో గాయపడ్డ శివకుమార్‌తో ఫోన్‌లో మాట్లాడిన సీఎం
- నేరస్థులపై కఠిన చర్యలు - బాధిత కుటుంబానికి పూర్తి మద్దతు

4 లో..


యెల్లో సింగం ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా

మేము నియామకం చేస్తున్నాము

వీడియో ఎడిటర్ కావలెను

ఆసక్తి కలవారు : మీ resume ను కింద ఉన్న వాట్సాప్ నెంబర్ కి సెండ్ చేయండి




Contact Us 99490 93032 యెల్లో సింగం ప్రింట్ మీడియా



# విద్యే భవితకు బాట!

## విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దడంలో గురువులదే కీలక బాధ్యత: సీఎం చంద్రబాబు నాయుడు

- గురుపౌర్ణమికి గిన్నీస్ స్థాయి పేరెంట్ టీచర్ మీటింగ్
- 2.28 కోట్ల మందితో వైభవం
- ప్రభుత్వ బడులు.. ప్రైవేట్ పాఠశాలలతో పోటీకి సిద్ధం
- తల్లికి వందనం పథకంతో విద్యకు కుటుంబ శక్తి పునాది
- ఉపాధ్యాయుడిగా మారిన సీఎం
- వనరులపై విద్యార్థులకు బోధన
- తల్లి పేరుతో మొక్కలు
- గ్రీన్ పాస్ పోర్టుతో పరిసరాలకు పాఠం
- 12 డీఎస్సీలు, 1.66 లక్షల ఉపాధ్యాయ పోస్టులు నియామకాల్లో చరిత్ర
- మధ్యాహ్న భోజనంలో విద్యార్థులతో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్
- ఆహార నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ
- 'డ్రగ్స్ వద్దు బ్రో' నినాదంతో విద్యార్థుల్లో చైతన్యం
- విద్యార్థి కిట్‌లు.. ఫోటోలు లేని నిష్కలంక సంకేతం
- విద్యాశాఖలో ఏటా మార్పులు
- సమర్థ పాలనకు నిదర్శనం
- పుట్టపర్తిలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



**పుట్టపర్తి జూలై 10(ఎల్లో సింగం):**
విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దడంలో గురువులదే కీలక బాధ్యతని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం, కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌కు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల తల్లితండ్రులు- ఉపాధ్యాయులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ముందు జెడ్పీ పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించారు. కేంబ్రిడ్జి, స్టాన్ ఫర్డ్ లో చదువుకుని రాజకీయాల్లోకి వచ్చిన నారా లోకేష్ ఇప్పుడు విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చూస్తున్నారని సీఎం అన్నారు. ఆధునిక దేవాలయాలైన పాఠశాలలను పరిరక్షించుకునే బాధ్యత మన అందరిదీ అని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రెండో సారి విద్యార్థుల తల్లితండ్రులు- ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించిన విద్యాశాఖ మంత్రి లోకేష్ ను అభినందిస్తున్నానని అన్నారు. గురు పౌర్ణమి రోజునే రాష్ట్రవ్యాప్తంగా 61 వేల పాఠశాలల్లో 2.28 కోట్ల మందితో ఈ సమావేశం నిర్వహించడం సంతోషాన్ని కలిగిస్తోందని.. ఇది గిన్నీస్ రికార్డుల్లోకి ఎక్కుతుందన్నారు. మంత్రి లోకేష్ విద్యార్థిగా ఉన్న సమయంలో తాను కూడా పాఠశాల నిర్వహించే పేరెంట్స్ మీటింగ్ కు వెళ్లలేక పోయానని అన్నారు. తన సతీమణి భువనేశ్వరి ఏ సమావేశాన్ని విడవకుండా వెళ్లి లోకేష్ ను కేంబ్రిడ్జిలో చదివించేంత వరకూ శ్రద్ధ పెట్టారన్నారు. తల్లి తండ్రులు కూడా తమ పిల్లల పట్ల శ్రద్ధ వహించి వారి కెరీర్ ను తీర్చిదిద్దటంలో శ్రద్ధ తీసుకోవాలన్నారు. మహిళల ఆర్థిక సామాజిక వికాసానికి పని చేసే ప్రభుత్వంగా గతంలో డ్వాక్రా సంఘాలనే బలమైన పొదుపు వ్యవస్థను రూపకల్పన చేసి వారి అభివృద్ధికి తోడ్పాడ్డామని అన్నారు. ఇప్పుడు ప్రతీ కుటుంబంలోని పిల్లలందరినీ చదివించాలనే లక్ష్యంతో తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా వారందరికీ ఈ పథకాన్ని వర్తింప చేసి ఆ కుటుంబాల్లో వెలుగులు తీసుకువచ్చామని అన్నారు.

### విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత లోకేష్ దే

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరి భవిష్యత్తునూ తీర్చిదిద్దే విద్యాశాఖ బాధ్యతను మంత్రి లోకేష్ ఏరికోరి తీసుకున్నారని సీఎం అన్నారు. స్టాన్ ఫర్డ్, కేంబ్రిడ్జి లాంటి విద్యా సంస్థల్లో చదువుకున్న ఆయన రాష్ట్రంలోని విద్యార్థులకూ మంచి నాణ్యమైన విద్యను అందిస్తారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా తీర్చిదిద్దే బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు . దీనిపై సీఎం మాట్లాడుతూ "గతేడాది మొదటి విడత పేరెంట్ టీచర్ మీటింగ్ ను 44 వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలల్లోనే నిర్వహించాం. ఈసారి ప్రైవేటు స్కూళ్లలో సైతం మీటింగ్ ల జరిపేలా చూశామని సీఎం అన్నారు. నెల్లూరులోని ఓ ప్రభుత్వ పాఠశాలలో సీట్లు ఖాళీ లేవని నో వేకెన్సీ బోర్డు పెట్టారంటే విద్యా నాణ్యత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ పాఠశాలలో పాఠాలు చెప్పే ఉపాధ్యాయులకు అత్యుత్తమ నైపుణ్యం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0కు 2.28 కోట్ల మంది హాజరయ్యారు. గిన్నీస్ రికార్డు సాధించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాం. తల్లి పేరిట ప్రతీ విద్యార్థి ఒక మొక్క నాటేలా చర్యలు తీసుకున్నాం. మొక్కను సంరక్షిస్తూ పురోగతి నమోదు చేసేలా గ్రీన్ పాస్ పోర్టు కూడా ఇచ్చాం. విద్యార్థుల హాజరు, మార్కులు, ప్రవర్తన ఇలా అన్ని అంశాలను లీప్ యాప్ ద్వారా అందిస్తున్నాం. విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాం, బూట్లు, బెల్టు, బ్యాగ్ లు ఇచ్చాం. విద్యార్థులకు ఇచ్చిన కిట్లపై ఎలాంటి రాజకీయ నేతల ఫోటోలు పెట్టలేదు. విద్యార్థి కిట్ల కోసం రూ. 980 కోట్లు వ్యయం చేశాం. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా

- తరువాయి 3లో..

## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

### మీరు పంపవలసినవి:

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
*Email Id: yellowsingamcbn@gmail.com*
*Website : https://www.yellowsingam.com*

# విద్యే భవితకు బాట!

## విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దడంలో గురువులదే కీలక బాధ్యత: సీఎం చంద్రబాబు నాయుడు



**2వ పేజీ తరువాయి..**

నాణ్యమైన సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నాం.” అని అన్నారు. విద్యార్థుల్లో ప్రతిభ వెలికి తీసి వారిని ప్రోత్సహించేలా షైనింగ్ స్టార్స్ పేరిట అవార్డులు ఇస్తున్నామని.. ఈ విద్యార్థులకు నచ్చిన కళాశాలల్లో చదువుకునేలా ప్రణాళిక చేస్తామని సీఎం స్పష్టం చేశారు. రాబోయే కాలంలో భవిష్యత్ అంతా నాలెడ్జి ఎకానమీదేనని దానిని అందిపు చ్చుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని సీఎం అన్నారు.

### డీఎస్సీలతో ఉపాధ్యాయుల నియామక ఘనత మాదే

కూటమి అధికారంలోకి వస్తూనే 16,347 పోస్టులతో మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేశామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆగస్టులోగా ఉపాధ్యాయులుగా ఎంపికైన వారంతా శిక్షణ తీసుకుని పాఠశాలలకు వస్తారని సీఎం వివరించారు. గతంలోనూ 12 సార్లు డీఎస్సీలు వేసి 1.66 లక్షల మంది ఉపాధ్యాయులను నియమించిన ఘనత తమదేనని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని అన్నారు. గత ఐదేళ్లలో టోఫెల్, ఐబీ సిలబస్ పేరిట గందరగోళపరిచారని ఏ ఒక్కటీ అమలు చేయలేదని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయుల బదిలీలను కూడా పారదర్శకంగా నిర్వహించామని అన్నారు. విద్యాశాఖలో అమలు చేస్తున్న సంస్కరణలతో పాటు వ్యవస్థను మెరుగు పర్చేందుకు తల్లితండ్రులు, ఉపాధ్యాయుల అందరి నుంచి సూచనలు తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో విశాఖ ఏజెన్సీలో పెద్ద ఎత్తున గంజాయి పండించారని.. డ్రగ్స్ కు కేంద్రంగా రాష్ట్రాన్ని మార్చారని సీఎం అన్నారు. రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపామని అన్నారు. గంజాయి పండించినా, విక్రయించినా అదే వారికి చివరి రోజు అవుతుందని సీఎం హెచ్చరించారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమం ద్వారా ఈ మహమ్మారిని నియంత్రించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. మత్తుపదార్థాలు విక్రయించే వారి ఆస్తుల స్వాధీనంతో పాటు ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాలు రాకుండా కట్టడి చేస్తామని అన్నారు.

### వనరుల సద్వినియోగంపై విద్యార్థులకు పాఠం

విద్యార్థుల తల్లితండ్రులు- ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం 2.0లో భాగంగా విద్యాశాఖ మంత్రి లోకేష్ తో కలిసి కొత్తచెరువు జెడ్పీ పాఠశాలలో విద్యార్థులు- వారి తల్లి తండ్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. తొలుత పాఠశాల ఆవరణలో విద్యార్థులు చిత్రించిన తల్లికి వందనం పోస్టర్లు, కళారూపాలను సీఎం తిలకించారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లోగోతో రూపొందించిన ఫొటో ఫ్రేమ్ లో సీఎం మంత్రి లోకేష్ , ఎన్సీసీ కేడెట్లతో కలిసి ఫోటో దిగారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లితండ్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ముచ్చటించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థికి ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చిన సీఎం, మార్కులు పెంచుకుని ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. విద్యార్థులు హాజరు, మార్కుల వివరాలను స్వయంగా తల్లితండ్రులకు వివరించి కౌన్సిలింగ్ చేశారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల వివరాలను తెలియచేసేలా సమాచారం పంపుతున్నామని విద్యాశాఖ మంత్రి లోకేష్ సీఎంకు వివరించారు.

విద్యార్థులను పాఠశాలకు నిరంతరం పంపేలా కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం కింద ఆర్థిక సాయం చేస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అనంతరం పాఠశాలలోని తరగతి విద్యార్థులకు చెందిన తరగతి గదిని పరిశీలించి వారితో మాట్లాడిన ముఖ్యమంత్రి.. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించి వారిలో స్ఫూర్తిని నింపేలా దిశానిర్దేశం చేశారు. తర్వాత పాఠశాలలోని 8 తరగతి గదిలోకి వెళ్లిన సీఎం కాసేపు ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠం చెప్పారు. సోషల్ సైన్స్ లోని వనరులు అనే పాఠాన్ని విద్యార్థులకు బోధించారు. మరోవైపు విద్యార్థులతో కలిసి బెంచిపై కూర్చున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్.. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన సోషల్ సైన్స్ పాఠాన్ని శ్రద్ధగా విన్నారు. సుస్థిరమైన అభివృద్ధి సాధించాలంటే వనరుల సద్వినియోగం అవసరమని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలను కూడా ఇతరులు మరోసారి వినియోగించుకునేలా జాగ్రత్తగా వాడాలని సీఎం సూచనలు చేశారు. విద్యుత్, నీరు లాంటి వనరుల సద్వినియోగం సామాజిక బాధ్యత అంటూ విద్యార్థులకు వివరించి చెప్పారు. కొత్త ఆలోచనలు, ఆవిష్కరణల వైపు విద్యార్థులు దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు.

### విద్యార్థులతో కింద కూర్చుని మధ్యాహ్న భోజనం చేసిన సీఎం

గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి పారిపోయిందని ఇప్పుడు అసలు, వడ్డీ కలిపి చెల్లించాల్సి ఉందని సీఎం అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు పుట్టపర్తిలో స్టేడియం నిర్మాణానికి రూ. 2 కోట్లు మంజూరు చేస్తున్నట్టు సీఎం పేర్కొన్నారు. కొత్తచెరువు పాఠశాల స్థల దాత, భవనాన్ని నిర్మించి ఇచ్చిన పీవీ సూర్యనారాయణ, పార్వతమ్మ దంపతులను ముఖ్యమంత్రి సత్కరించారు. మరోవైపు డ్రగ్స్ వద్దు బ్రో అంటూ సమావేశంలో నినదించి విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం తల్లి పేరిట ఒక మొక్క నాటేలా విద్యార్థులకు ముఖ్యమంత్రి మొక్కలను పంపిణీ చేశారు. వాటి పురోగతిని నమోదు చేసేలా గ్రీన్ పాస్ పోర్టును కూడా అందించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులంతా ముఖ్యమంత్రి సమక్షంలో తమ తల్లులకు నమస్కరించి వారి నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం కొత్త చెరువు జెడ్పీ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని వారితో కలిసి కింద కూర్చుని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరగించారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ సైతం అక్కడే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న బోజనాన్ని తిన్నారు. పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న ఆహార పదార్థాల నాణ్యత, రుచి బాగుందని సీఎం కితాబిచ్చారు.





# పీ4 ఉద్యమానికి ఊపిరి

## - 18న 18 వేల మంది మార్గదర్శులతో సీఎం చంద్రబాబు కీలక భేటీ!



- ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలతో ప్రత్యక్ష భేటీకి సీఎం సిద్ధం
- మార్గదర్శులు.. లక్షల కుటుంబాలకు ఆశాకిరణం
- పీ4 లక్ష్యాలను వివరించి మరిన్ని భాగస్వాములను చేర్చే ప్రణాళిక
- పేదల పట్ల అంకితభావం
- ప్రభుత్వ ప్రణాళికలకు నూతన దిక్సూచి
- పీ4-జీరో పావర్టీపై సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి, జులై 10: పీ4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్- పార్టనర్ షిప్) కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం కీలక ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. త్వరలో మార్గదర్శకులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ కాబోతున్నారు. పీ4 - జీరో పావర్టీ కార్యక్రమంపై గురువారం తన క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షించారు. పీ4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఇప్పటి వరకు ఈ కార్యక్రమంలో మార్గదర్శులుగా ఉండేందుకు 18,332 మంది ముందుకు వచ్చారు.

వీరిలో పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలు, ఉన్నత వర్గాల వారు ఉన్నారు. వీరి ద్వారా 1,84,134 బంగారు కుటుంబాలకు చేయూత లభిస్తోంది. ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంతో పాటు.. మార్గదర్శిగా ఉండే వారిని ప్రోత్సహించేందుకు పలు చర్యలు చేపట్టాలని సిఎం నిర్ణయం తీసుకున్నారు. మార్గదర్శులుగా ఉండేవారిని ప్రోత్సహించడానికి స్వయంగా వారితో చంద్రబాబు సమావేశం కానున్నారు. మార్గదర్శులుగా ఉండే 200 మంది టాప్ ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు, భారీ నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఎమ్ఎన్సీ కంపెనీల ప్రతినిధులు, సెలబ్రిటీలతో సీఎం సమావేశం కానున్నారు. ఈ నెల 18వ తేదీన అమరావతిలో వీరిని డిన్నర్ కు ఆహ్వానించాలనే చర్చ ఈ సమీక్షలో జరిగింది. పీ4 లక్ష్యాలను వివరించి మరింత మందిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసేలా ప్రణాళికలను సిద్ధం చేయాలని చంద్రబాబు ఆదేశించారు. సమాజంలో పేదలకు అండగా ఉండేందుకు సిద్ధంగా ఉన్న అనేక వర్గాల వారిని ఒక తాటిపైకి తెచ్చేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని సీఎం భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లాలో బాలుడి మృతి

## సీఎం విచారం

- లింగోజిపల్లి మృతిపై జిల్లా ఎస్పీతో మాట్లాడిన సీఎం
- డ్రోన్లు, జాగిలాలతో సెర్చ్.. చివరికి విషాదాంతం
- అంగన్‌వాడీ సిబ్బంది నిర్లక్ష్యంపై దర్యాప్తు చేయాలని సీఎం ఆదేశం
- మరణానికి ముందుగా రెండు రోజులు అడవిలో తిప్పలు పడిన బాలుడు
- తల్లి కాన్పు కోసం గ్రామానికి వచ్చిన చిన్నారి
- నిఘా లోపాలపై సీఎం ఆరా

**అమరావతి, జూలై 10(ఎల్లో సింగం):-**
ప్రకాశం జిల్లా కంభం మండలం లింగోజిపల్లిలో రెండున్నరేళ్ల బాలుడు లక్షిత్ మృతి ఘటనపై సిఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. ఘటనపై జిల్లా ఎస్పీతో మాట్లాడి సీఎం వివరాలు తెలుసుకున్నారు. రెండు రోజుల క్రితం అంగన్ వాడి కేంద్రం నుంచి బయటకు వెళ్లిన లక్షిత్ దారి తప్పి అడవిలోకి వెళ్లిపోయాడని ఎస్పీ తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు వచ్చిన సమయం నుంచి జాగిలాలు, డ్రోన్లతో సెర్చ్ చేశామని...డిఎస్పీ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను నియమించి బాలుడి ఆచూకీ కోసం ప్రయత్నం చేశామని ఎస్పీ వివరించారు. అడవిలో చిక్కుకుపోయి రెండు రోజుల పాటు, ఆహారం నీరు అందక లక్షిత్ మృతి చెందినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చామని ఎస్పీ తెలుపగా....ఘటనపై అన్ని కోణాల్లో విచారణ జరపాలని సిఎం ఆదేశించారు. తల్లి కాన్పు కోసం అమ్మమ్మ ఇంటికి వచ్చిన లక్షిత్ అనధికారికంగా అంగన్ వాడీ సెంటర్ కు వచ్చిపోతున్నాడు. ఈ ఘటనలో అంగన్ వాడి కేంద్రం సిబ్బంది నిర్లక్ష్యం ఉందా అనే అంశంపైనా దర్యాప్తు జరపాలని సిఎం ఆదేశించారు.



# సత్యసాయి మహాసమాధిని దర్శించిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

**పుట్టపర్తి, జూలై 11(ఎల్లో సింగం):**
ఆధ్యాత్మికతకు ఆలయంగా నిలిచే పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి మహాసమాధిని గురువారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించారు. మహాసమాధి వద్ద సీఎం, పుష్పగుచ్ఛం ఉంచి స్వామి పాదాలకు నమస్కరించారు.

ఆయన వెంట ఉన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా మహాసమాధిని దర్శించి, వినమ్రంగా మొక్కారు. ఈ సందర్భంగా శాంతియుతంగా సాగిన కార్యక్రమంలో భక్తులు గౌరవంతో పాల్గొన్నారు.

అనంతరం, రానున్న శ్రీ సత్యసాయి శతజయంత్యుత్సవాల నిర్వహణపై సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యుడు శ్రీ రత్నాకర్, రాష్ట్ర అధికారులు, ఇతర సమితి ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఉత్సవాల ఏర్పాట్లపై కీలకమైన సూచనలు చేశారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్న ఈ ఉత్సవాలను ఘనంగా, సార్థకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వనున్నట్లు సీఎంను కోరినట్టు సమాచారం.



# ఫోటో జర్నలిస్టుపై దాడి

## - శివకుమార్‌కు సీఎం చంద్రబాబు పరామర్శ

- వైసీపీ రౌడీల దాడిలో గాయపడ్డ శివకుమార్‌తో ఫోన్‌లో మాట్లాడిన సీఎం
- మాధ్యమ స్వేచ్ఛపై దాడులను సహించం
- నేరస్థులపై కఠిన చర్యలు
- చిత్తూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడికి ధైర్యం చెప్పిన చంద్రబాబు
- విది నిర్వహణలో ఉన్న మీడియా ప్రతినిధులపై దాడి అమానుషం: సీఎం స్పందన
- మీడియా హక్కులకు ప్రభుత్వం అండ
- బాధిత కుటుంబానికి పూర్తి మద్దతు



**చిత్తూరు, జూలై 10(ఎల్లో సింగం):**
చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శివకుమార్ పై వైసీపీ రౌడీ మూకల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. విధి నిర్వహణలో భాగంగా న్యూస్ కవరేజ్ కు వెళ్లిన ఫోటోగ్రాఫర్ పై తీవ్ర స్థాయిలో దాడిచేసి గాయపరచడం అమానుషం. ప్రస్తుతం చిత్తూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శివకుమార్ కు ఫోన్ చేసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నాను. ఇప్పటివరకు నిర్వహించిన వైద్య పరీక్షలు, అందుతున్న చికిత్స గురించి మాట్లాడాను. శివకుమార్ కు, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పాను. నాయకుల ప్రోద్బలంతో దాడి జరిగిన విధానం గురించి శివకుమార్ వివరిస్తుంటే చాలా బాధ కలిగింది. నిజాన్ని నిర్భయంగా రాసే పత్రికలపై, మీడియా ప్రతినిధులపై ఈ తరహా దాడులను క్షమించేది లేదు. బాధిత కుటుంబానికి అండగా ఉంటాం. శివకుమార్ పై దాడి చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాను. మీడియా హక్కులను కాపాడే విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.














MEGA PTM
2025
GJC
KOTHACHERUVU



# బతుకు, మెతుకు విలువ తెలియజేసేది మాస్టారు మాత్రమే

## మెగా పేరెంట్స్ టీచర్ సమావేశంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...**

జీవితంలో ఏ వ్యక్తికైనా బతుకు విలువ, మెతుకు విలువ తెలియజేసేది గురువులు మాత్రమేనని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర స్పష్టం చేశారు.పార్వతీపురం జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి వారి భవిష్యత్తు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ జీవితంలో తల్లిదండ్రులను చదువు చెప్పిన ఉపాధ్యాయులను పుట్టి పెరిగిన ఊరును ఎట్టి పరిస్థితుల్లోనూ మరిచిపోకూడదని ఉద్బోధించారు. పిల్లలు చిన్నప్పుడే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగడం ద్వారా ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చని వెల్లడించారు. తల్లిదండ్రులు కలలు గని సాధించలేని వాటిని పిల్లలు సాధించి వారి కళ్ళల్లో ఆనందం చూడాలని సూచించారు.అలాగే ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలు భవిష్యత్తు పట్ల పూర్తి అవగాహనతో ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.గతంలో ఎన్నడు లేని విధంగా మంత్రి లోకేష్ ఏపీ విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలిపారు. పిల్లలకి నాణ్యమైన చదువు అందించిన ద్వారానే సమాజం తద్వారా రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు..

# విద్యార్థులకు తల్లి దండ్రులే తొలిగురువులు

## సర్పంచ్ రెడ్డి అనిత అప్పలనాయుడు




**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి సాధ్యమని కొత్తవలస సర్పంచ్ రెడ్డి అనిత అప్పలనాయుడు అన్నారు. గురువారం పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలం కొత్తవలస గ్రామంలో పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్,టీచర్స్ మీటింగ్‌లో సర్పంచ్ పాల్గొని దిశానిర్దేశం చేశారు.ఈ పాఠశాల నుంచే అనేక మంది ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు.విద్యార్థులకు తల్లి దండ్రులే తొలి గురువులన్నారు. వారి అభ్యున్నతికి ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు.విద్యార్థుల ప్రగతి పత్రాలను పరిశీలించి సామర్థ్యాలను తల్లిదండ్రులతో చర్చించారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులపై ఒత్తిడి పెంచవద్దని, వారికి ఇష్టమైన విద్యనే చదివించాలన్నారు.విద్యార్థులు చక్కటి క్రియేటివిటీతో వినూత్నంగా ఆలోచిస్తూ సత్ఫలితాలు పొందాలన్నారు. విద్యార్థులు పునాది నుంచే సత్ప్రవర్తనతో మెలగాలని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థుల తల్లిదండ్రులు, దాతలు, గ్రామస్థుల సహకారంతో మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సర్పంచ్ అనిత అన్నారు.మెగా పేరెంట్స్‌డే సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు డాన్స్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్, సభ్యులు, మాజీ సర్పంచ్ యండ్రపు వాసు దేవరావు,రెడ్డి గోపి, రెడ్డి అప్పారావులు, రెడ్డి సత్య నాయుడు విద్యార్థి తల్లిదండ్రులు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు గౌరు నాయుడు, టీచర్ రామారావు గ్రామ నాయకులు తదితరులు పాల్గున్నారు.

# ఒక్క ఏడాది తెలుగుదేశం పాలనపై విద్యార్థుల అభిప్రాయం అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే కోళ్ల

## రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న వసతులపై హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు,






**శృంగవరపుకోట ఏల్లో సింగం ప్రతినిధి జూలై 10:**

శృంగవరపు కోట నియోజకవర్గం ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కూటమి ప్రభుత్వం ఒక్క ఏడాది పరిపాలనపై సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం శృంగవరపుకోట మండలం రేవళ్లపాలెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి గ్రామంలో గల ప్రతి ఒక్క గడపకు చేరుకొని రాష్ట్ర ప్రభుత్వం ఒక్క ఏడాదిలో చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ గ్రామానికి కావలసిన వసతులపై అడిగి తెలుసుకున్నారుఅనంతరం గ్రామంలో గల ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో లో జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ సమావేశంలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టిక ఆహార కిట్లను గర్భిణీలకు అందించారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాళ్ళ మాట్లాడుతూ 2019లో ఒక అవకాశం పేరుతో సైకో జగన్ ను సీఎం చేస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. మళ్లీ 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక్క ఏడాది పాలనలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయనీ, రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఆరు లక్షల మందికి ఉద్యోగాలొచ్చే అవకాశం ఉందనీ పేర్కొన్నారు.ఏడాది పాలన సంతృప్తిగా ముగిసిందనీ, ఈ ఏడాది నుంచే గేర్ మార్చి స్పీడు పెంచుతామని ‘అన్నారు...ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని ఎమ్మెల్యే లలిత కుమారి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న,ప్రధాన కార్యదర్శి జూత్తాడ రామసత్యం,సీనియర్ నాయకులు డోకుల అచ్చెం నాయుడు, లగుడు ఎర్నాయుడు,లగుడు తిరుపతి,సర్పంచులు ఆడారి మహేష్, గనివాడ సన్యాసినాయుడు,గ్రామ పార్టీ అధ్యక్షులు మేడిశెట్టి నాయుడు, ప్రధాన కార్యదర్శి జూత్తాడ రామకృష్ణ, బూత్ ఇంచార్జులు మేడిశెట్టి రామునాయుడు,శివ,కిట్టు, రెడ్డి అప్పల సత్యం మరియు మండల పరిధిలోని టిడిపి నాయకులు, తెలుగు యువత, తెలుగు మహిళ, పార్టీ అనుబంధం విభాగాల నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే లలిత కుమారితో కలిసి పాల్గొన్నారు.

# గురు పూర్ణిమ సందర్భంగా సాయినాధుని సేవలో విక్కుర్తి



**అవనిగడ్డ. జులై 10::ఎల్లో సింగం న్యూస్**

గురు పూర్ణిమ పర్వదినం సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు సాయినాధుని సేవలో తరించారు.గురు పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం విక్కుర్తి శ్రీనివాస్ పలు ఆలయాలలోని సాయినాధుని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.నాగాయలంక మండలంలోని కమ్మనమోల గ్రామంలో గల సాయిబాబా మందిరంలో విక్కుర్తి, ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు బండ్రెడ్డి నాగమల్లేశ్వరరావు ఈ సందర్భంగా విక్కుర్తిని సన్మానించారు.అలాగే అవనిగడ్డ పంచాయతీలో గల మూడవ వార్డులో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ దత్త సాయి మందిరంలో విక్కుర్తి ప్రత్యేక పూజలు చేశారు.సాయిబాబా ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉండాలనీ, పంటలు సమృద్ధిగా పండాలని తాను కోరుకున్నట్టు ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమాలలో విక్కుర్తి రాంబాబు,బర్మా శ్రీనివాసరావు , రేపల్లె ముసలయ్య, బర్మా బుజ్జి, రాము,బొప్పన హరి కిరణ్, వి.రాజా తదితరులు పాల్గొన్నారు.

# సంగీత గురువులను సన్మానించిన హనుమాన్ కళా సమితి అధ్యక్షుడు



కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడుపి,హనుమంతరావు చౌదరి కర్నూలు జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు,ఆర్గనైజర్ సెక్రెటరీలక్ష్మీ పద్మా చౌదరి దంపతులు,

గురుపూజోత్సవ ం సందర్భంగా మార్కెట్ యార్డ్ రైతు కల ప్రాంగణము నందు ,హార్మోనిస్టు పాండురంగయ్య గారు నంది నాటక జడ్జిగా నంది అవార్డు గ్రహీతగా పొందినటువంటి సంగీత,గురువు ,,,,,,,,,,హార్మోనిస్ట్ వెంకటేశ్వర్లు సంగీత సామ్రాట్ కందుకూరి అవార్డు గ్రహీత సంగీత గురువు,, గురువులను గౌరవించడం శిష్యుల బాధ్యత తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు బ్రతకడానికి ఎదగడానికి దారి చూపుతున్నటువంటి గురువులు శిష్యులు ఎంతమంది ఉన్నా గురువులను కాపాడుకోలేము ఒక గురువు వందమంది శిష్యులను తయారు చేస్తారు కానీ వంద మంది శిష్యులు ఒక గురువును పోషించలేకున్నారు రంగస్థలకళాకారు అందరూ కళారంగాన్ని కాపాడుకోవాలని, గురువుల రుణం తీర్చుకోలేనిదని గురుదక్షిణ ఏమిచ్చినా వారి రుణం తీరని గౌరవించడమే గురువుకు గౌరవం,నాటక రంగం మీద వేదిక ఎక్కిన వెంటనే గురువు లసహాయంతో దుర్యోధనుడు అర్జునుడు కృష్ణుడు వీడు హరిశ్చంద్రుడు శ్రీ రామచంద్రుడు వంటి పాత్రలను వేదికల మీద నటించి ప్రజలను మెప్పించగలిగేది గురువు సహాయంతోనే తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ కళాకారులకు మంచి గుర్తింపు తెచ్చింది నంది నాటకాలు కళాకారులకు హంస అవార్డులు కందుకూరి అవార్డులు ఎన్నో అవార్డులను తీసుకొచ్చి కళాకారులను గౌరవించి వారి గౌరవాన్ని పెంచే విధంగా కీర్తిశేషులు నందమూరి తారక రామారావు గారు కళాకారులను గౌరవించారు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కళాకారులకు మంచి గుర్తింపు ఇచ్చి గౌరవిస్తున్నారు విద్యాశాఖ మంత్రులు లోకేష్ బాబు గారు ప్రతి ఒక్కరిని సాదరంగా ఆహ్వానించి కళాకారులను చేర దీస్తున్నారు పరిశ్రమల మంత్రి టీజీ భరత్ గారు కళాకారులను ఆదరిస్తున్నారు,,,,,రాబోయే రోజుల్లో కలలు అంతరించిపోకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు గుర్తింపు పొందిన నాటక కళా సంస్థల సంగీత గురువులకు సహాయ సహకారాలు అందిస్తానని మాట ఇచ్చాడు కళాకారుల అందరము తెలుగుదేశానికి మద్దతు తెలిపి తెలుగుదేశం పార్టీ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రచారం నిర్వహిస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో, బిసన్న, రాజశేఖర్ రాజు, భాస్కర్ యాదవ్, భాష, కృష్ణ, మొదలగు రంగస్థలం కళాకారులు పాల్గొన్నారు

# పండుగ వాతావరణంలో సాగిన మెగా పీటీఎం2.0 కార్యక్రమం

### -ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు సిఫార్సులు చేయించుకునే రోజులు వస్తాయి

### -గత ఐదేళ్లలో నాశనమైన విద్యా వ్యవస్థను మంత్రి లోకేష్ గాడిలో పెట్టారు

### -మెగా పీటీఎం2.0 కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

### -సహపంక్తి భోజనాలు, విద్యార్థులతో ముచ్చట్లు, హామీలు, సెల్ఫీలతో సందడిగా గడిపిన ఎమ్మెల్యే






ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు–ఉపాధ్యాయులు మధ్య మంచి సమాచారం సంబంధాలు ఉండాలని అందుకోసమే మెగా పీటీఎం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా పీటీఎం 2.0 కార్యక్రమం పండుగ వాతావరణం లో జరిగింది. నగరంలోని కేఎస్ఆర్ జూనియర్ కళాశాల, శ్రీకృష్ణదేవరాయల మున్సిపల్ హై స్కూల్, కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన పీటీఎం కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. అక్కడ విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ముచ్చటించారు. అలాగే పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలు గురించి ఆరా తీశారు. పిల్లల ప్రోగ్రెస్ కార్డులు పరిశీలించి వారి మార్కులను ఆరా తీశారు. కొంతమంది విద్యార్థులకు మార్కులు తక్కువగా ఉండటంపై ఉపాధ్యాయులతో మాట్లాడారు. వచ్చే ఏడాదికి పిల్లలు మరింత మెరుగ్గా రాణించాలని సూచించారు. అలాగే విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసి గ్రీన్ పాస్ పోర్టులను కూడా అందజేశారు. వాటి ఉద్దేశం గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పాలని ఎమ్మెల్యే సూచించారు. కొత్తరూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. కెఎస్ఆర్ కళాశాలలో విద్యార్థినుల చేత తల్లుల పాదాలకు పుష్పాలు సమర్పించి పాదాభివందనం చేయించారు. శ్రీ కృష్ణదేవరాయ పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్ ను సొంత ఖర్చులతో నిర్మిస్తామని హామీతో పాటు జూనియర్ కళాశాలలో ఎస్సీ, ఎస్టీ హాస్టల్ కావాలని కోరగా కచ్చితంగా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే కాంపౌండ్ వాల్ లేదని చెప్పగా.. ఇందుకోసం నిధులు తెస్తామని చెప్పారు. ప్రతి పాఠశాలలో సైనింగ్ స్టార్ విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ మెగా పీటీఎం కార్యక్రమం తనకు ప్రత్యేక అనుభూతినిచ్చిందన్నారు. గత ఐదేళ్లలో విద్యావ్యవస్థ నాశనమైందని దీనిని ఛాలెంజింగ్ గా తీసుకొని మంత్రి నారా లోకేష్ విద్యాశాఖ బాధ్యతలు చేపట్టారన్నారు. ఏడాది కాలంలోనే విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారన్నారు. నేడు పాఠశాలల్లోనూ, విద్యా బోధనా విధానంలో కూడా మార్పులు వచ్చాయన్నారు. గతంలో విద్యార్థులు చదువుకునే పుస్తకం వద్ద నుంచి తినే పదార్థం వరకు అన్నింటి మీద జగన్ ఫోటోలు కనిపించేవన్నారు. పబ్లిసిటీ పిచ్చితో విద్యార్థులను ఇబ్బందులు పెట్టారన్నారు. కానీ మంత్రి నారా లోకేష్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు మీదుగా విద్యా కానుక కిట్లు అందజేసినట్లు తెలిపారు. ఎక్కడా ఎవరి ఫోటోలు లేకుండా పుస్తకాలు ఇతర సామాగ్రి అందజేసినట్లు చెప్పారు. మధ్యాహ్నం భోజనానికి సన్న బియ్యం కూడా అందిస్తున్నట్లు తెలిపారు. అనంతపురం నగరంలోని ఏడు ప్రాథమిక పాఠశాలలను అప్ గ్రేడ్ చేసినట్లు వివరించారు. తల్లికి వందనం పథకం పాఠశాల ప్రారంభమైన రోజే ఇవ్వడంపై ప్రతి తల్లి సంతోషంగా ఉన్నారన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలకు ఉన్న అందరికీ ఈ డబ్బు అందిందన్న ఆనందం కనిపిస్తోందన్నారు. ఇది వారి పిల్లల చదువుకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రస్తుతం పరిస్థితులను చూస్తే రెండు మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలో చేరేందుకు సిఫార్సులు చేయించుకునే పరిస్థితి వస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమాలలో అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, టిడిపి నాయకులు సాకే జయప్ప, కదిరప్ప, నెట్టెం బాలకృష్ణ, వడ్డే భవాని, రమాదేవి, కృష్ణం రఘు, చెరుకుతోట పవన్ కుమార్, ముస్తాక్ పాఠశాలల అధ్యాపకులు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల బంగారు భవిష్యత్తు కోసమే మెగా పేరెంట్ టీచర్ మీట్

### -నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు

### -రంగన్నగూడెంలో ఘనంగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం







రాష్ట్రంలో పాఠశాలల్లో పిల్లల బంగారు భవిష్యత్తు కోసమే ఎన్.డి.ఎ. ప్రభుత్వం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తుందని రంగన్నగూడెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశ దిశ నిర్దేశంతో విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆధ్వర్యంలో గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో ఈరోజు ఉదయం రంగన్నగూడెంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ యాజమాన్య కమిటీ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, దాతలతో ఆత్మీయ సమావేశం పండగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పూర్వ విద్యార్థి, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ పాఠశాలలు పవిత్ర దేవాలయాలు, మన పిల్లలను తీర్చిదిద్ది జ్ఞానాన్ని ఇచ్చే పుణ్య క్షేత్రాలు అని భావించిన ఎన్.డి.ఎ. ప్రభుత్వం స్కూళ్ళ అభివృద్ధి కోసమే ఈ మెగా పేరెంట్ టీచర్ సమావేశం ఏర్పాటు చేసిందని అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రైవేట్ స్కూళ్ళకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దాలని, విద్యా రంగంలో ఎన్నో మార్పులు తెచ్చారని దానిలో భాగంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా పథకం ద్వారా పాఠ్యపుస్తకాలు ఉచితంగా పంపిణీ, యూనిఫార్మ్ అందజేయటం జరిగిందని, అట్లాగే రంగన్నగూడెం పాఠశాలలో తల్లికి వందనం పథకంలో రు.13 లక్షలు అందజేయటం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా అమ్మపేరుతో ఒక మొక్క కార్యక్రమం క్రింద తల్లిదండ్రులకు గ్రీన్ పాస్పోర్ట్ కార్డుతో పాటు మొక్కలను అందజేసి వాటి సంరక్షణా బాధ్యతలు చేపట్టాలని సూచించారు. స్కూలికి మౌలిక సదుపాయాల్లో భాగంగా గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసి మూతపడిన ఆర్.ఓ. ప్లాంటును దాతల సహాయంతో పునరుద్దరించాలని స్కూలు యాజమాన్య కమిటీ సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరి లక్ష్మీనారాయణ, పి.ఎ.సి. ఎస్. మాజీ అధ్యక్షులు తుమ్మల దశరథరామయ్య, ఎస్.ఎం.సి. ఛైర్మన్ నత్తా అబ్రహాం, వైస్ ఛైర్మన్ దేవరకొండ తిరుమల, స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి జాస్మిన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కరువు నివారణకు శాశ్వత పరిష్కారం కనుగొందాం

## కేంద్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు శివరాజ్ సింగ్ చౌహాన్

**పుట్టపర్తి, జూలై 10 :**
రాయలసీమ జిల్లాల్లో కరువు నివారణకు శాశ్వత పరిష్కారం కనుగొందామని కేంద్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి పట్టణం, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో దక్షిణ ఆంధ్రప్రదేశ్‌లోని కరువు పీడిత జిల్లాల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు శివరాజ్ సింగ్ చౌహాన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు, రాష్ట్ర హార్టికల్చర్ అండ్ సిరికల్చర్ కమిషనర్ కే.శ్రీనివాసులు, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, అనంతపురం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, కర్నూలు జాయింట్ కలెక్టర్ నవ్య, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ దక్షిణ ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాలలో కరువును శాశ్వతంగా పరిష్కరించాలన్నదే తమ ఉద్దేశం అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు కలిసికట్టుగా కూర్చుని ఆలోచన చేయాలని, అలాగే కేంద్రంతో కూడా కరువు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది ఆలోచించాలన్నారు. అధికారులు ఆయా జిల్లాల యంత్రాంగంతో కలిసి వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తమ ఆధ్వర్యంలో రూరల్ డెవలప్మెంట్, ఎన్ఆర్ఈజిఎస్, వాటర్ షెడ్, తదితర వాటి కింద ఎలాంటి చర్యలు తీసుకోవచ్చు, ఇతర శాఖలకు సంబంధించి ఎలాంటి సహకారం కావాలన్నా తాము అందించడం జరుగుతుందన్నారు. ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని, ఎక్కడ ఎలాంటి లోపాలు ఉన్నాయి అనేది అధికారులకు క్షుణ్ణంగా తెలుసని, వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలి, ఎలా అధిగమించవచ్చు అనేది కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వాన్ని కూడా భాగస్వామ్యం చేసి క్షేత్రస్థాయిలో కరువుకు శాశ్వత పరిష్కారం ఏ విధంగా తీసుకురావచ్చు అనేదానిపై దృష్టి పెట్టాలన్నారు. ఇప్పుడు ఏం చేయాలి, రేపు, భవిష్యత్తులో ఏం చేయాలి, వచ్చే పదేళ్లకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనేదానిపై కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. ఈ విషయం అధికారులు అంతా కలిసికట్టుగా కూర్చుని తగిన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఏమైనా ఆలోచనలు ఉంటే తెలియజేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ మోడల్ తయారుచేసి కరువు నివారణకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కరువు నివారణ చర్యలపై దృష్టి పెట్టాలని, కేంద్రం కూడా ఇందుకు సహకారం అందిస్తుందన్నారు.ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాలు, ఉద్యాన శాఖ పరిధిలో పరిస్థితుల గురించి తెలియజేశారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు, రాష్ట్ర హార్టికల్చర్ అండ్ సిరికల్చర్ కమిషనర్ కే.శ్రీనివాసులు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలలో కరువు పరిస్థితి, వివిధ పంటల సాగు వివరాలు, ఇరిగేషన్ అంశాల గురించి ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. బుందేల?ండ్ రీజియన్ మాదిరిగా రాయలసీమ జిల్లాలకు కూడా ఆర్థిక సహాయం ప్రకటించాలని, సీమ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో రాయలసీమ జిల్లాల వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.





# రైతులే దేశానికి బలం

**-మహిళలు పేదరికం నుంచి తలెత్తి నిలవాలి**

**-53,746 ఎస్ హెచ్ జి సభ్యులకు రూ.437 కోట్ల బ్యాంకు లింకేజ్ పంపిణీ**

**-కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్**



**పుట్టపర్తి, జూలై 10:**
రైతులే దేశానికి బలమని.. మహిళలు పేదరికం నుంచి తలెత్తి నిలవాలని కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు.గురువారం పుట్టపర్తి మండలం, పెడబల్లి గ్రామ పొలాల్లో రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో జరిగిన ముఖాముఖి సమావేశంలో కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ ట్.ఎస్.చేతన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ..రైతులే దేశానికి బలం అని నలుమూలలకూ ఆహారం అందించే బంధంలాంటి రైతు సమాజం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. భారతదేశ అభివృద్ధిలో రైతుల పాత్ర అత్యంత కీలకమని గుర్తుచేశారు.ఇక్కడ జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ సూచించిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. "ప్రకృతి వ్యవసాయంలో ఖర్చు తక్కువ, లాభం ఎక్కువ. ఇది దేశానికి ఆదర్శంగా మారుతుంది" అని మంత్రి గారు పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి, తక్కువ భూమిలోనూ అధిక లాభాన్ని సాధించవచ్చని, దీనివల్ల చిన్న రైతులకు అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

**మహిళా సంఘాల సాధికారతపై మాట్లాడుతూ,**

మన సోదరీమణులు ఇప్పుడు స్వయం సమర్థులవుతున్నారు. ఎవరి మీదా ఆధారపడకుండా, గౌరవంగా జీవించేందుకు ముందడుగు వేస్తున్నారు.



పేదరికం నుంచి బయటపడుతూ, సమాజంలో తలెత్తి నిలవాలన్న సంకల్పంతో పని చేస్తున్నారు. ఇది ఎంతో అభినందనీయం అని తెలిపారు.

తాను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభించిన "లాడ్లీ బహనా యోజన"ను గుర్తు చేస్తూ, మహిళల సాధికారతకు నేను ప్రాధాన్యం ఇస్తాను. రైతుల సేవ చేయడం అంటే నాకు భగవంతుని సేవ లాంటిది అని మంత్రి అన్నారు.ఈ సందర్భంగా పుట్టపర్తి, అనంతపురం.. ఉమ్మడి జిల్లాలకు చెందిన 53,746 ఎస్ హెచ్ జి సభ్యులకు రూ.437.09 కోట్ల బ్యాంకు లింకేజ్ చెక్కును అందించారుఅంతకు ముందు పెడబల్లి గ్రామంలో సేంద్రీయ పద్ధతిలో సాగు చేసిన మిశ్రమ పంటను పరిశీలించారు. అలాగే వర్షాభావం వల్ల ఎండిన పంటలపై ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను తిలకించారు. ముందుగా ఎస్ హెచ్ జి మహిళల ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభమైందిఈ కార్యక్రమంలో జేసి అభిషేక్ కుమార్,భారత ప్రభుత్వ రైతుల సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ పేర్ని దేవి, రాష్ట్ర %ూజుౌా% సీ.ఈ.ఓ వి.కరుణ,ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వపు అగ్రికల్చర్ ,మార్కెటింగ్ , సహకార సంస్థ చైర్మన్ టి. విజయ్ కుమార్,డిఆర్డీఏ పీడి నర్సయ్య, రైతులు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## " సుపరిపాలన లో - తొలి అడుగు 4.1 కార్యక్రమం





**కైకలూరు**
ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు - ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు - విద్యా ఐ.టి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి సారథ్యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటీ చైర్మన్ - మాజీ మంత్రి వర్యులు - కైకలూరు నియోజకవర్గ పెద్దాయన - శాసనభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి " సుపరిపాలన లో - తొలి అడుగు 4.1 కార్యక్రమంలో " పాల్గొని సంవత్సరకాలం లో ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వ కార్యక్రమాలను వివరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్,యమ్.డి ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ డా.నేమాలకు

### తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ సేవా సామ్రాట్ బిరుదు ప్రధానం



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి..**

తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ సీఈవో యూవీ రత్నం ఆధ్వర్యంలో విజయవాడ గాంధీనగర్ ఆశీస్ స్టూడియోలో గురువారం గురు పూర్ణిమ సందర్భంగా గురుపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న పలువురిని 'సేవా సామ్రాట్' బిరుదుతో ముఖ్య అతిథులుచే గజమాల దుస్సాలువాతో సత్కరించి జ్ఞాపిక ప్రశంసా పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో విశాఖ నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ డా.నేమాల హేమసుందరరావును

సేవా సామ్రాట్ బిరుదుతో సత్కరించి

వేద పండితుల ఆశీర్వచనాలు

అందించారు. కార్యక్రమానికి ముఖ్య,గౌరవ అతిథులుగా ఏపీ గవర్నమెంట్ విప్ ఓఎస్డీ డాక్టర్ ప్రభాకర్ రావు,రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ,టీటీడీ ఆస్థాన విద్వాంసులు భరద్వాజ్,

వేద పండితులు పంతుల వెంకటేశ్వరరావు,ఎస్వీఎస్ ప్రసాద్, జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రతినిధి జ్ఞాన సుందరి,మహానటి సావిత్రి కళాపీఠం అధ్యక్షురాలు

డా.పరుచూరి విజయలక్ష్మీ,

గిరిజన శిల్పి బోండా జగన్మోహనరావు

డా.గోశాల మురళీకృష్ణ,బట్టు పేతురు

ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆహూతులను అలరించింది.

## జగ్గుదోరవలసలో బడివైపు ఒక అడుగు-తల్లిదండ్రులతో ముచ్చట్లు



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి**

పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం జగ్గుదోరవలస మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వి. రామకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహించిన బడివైపు ఒక అడుగు తల్లిదండ్రులు తో ముచ్చట్లు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు ముఖ్యంగా క్రమశిక్షణ అవసరమని, తల్లిదండ్రులు ఖచ్చితంగా పిల్లలకు బడికి పంపించాలని, టీవీ, సెల్ ఫోన్లు కి దూరంగా ఉంచాలని సూచించారు. మీరు మీ పిల్లల కోసం కొంత సమయం కేటాయించి, వారు ఎలా చదువుతున్నారో అడిగి తెలుసుకోవాలని తెలియజేశారు, అలాగే సాయంత్రం లేదా రాత్రి పూట ఒక గంట సేపు పుస్తకం తీసే విధంగా బాధ్యత తీసుకోవాలని అన్నారు. పిల్లలు తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈ ఆత్మీయ సమావేశం ఒక మంచి పరిణామమని, చదువు, పాఠశాల, పిల్లల విద్య బుద్దులు, వారి ప్రగతి వంటి సమస్యలుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్. వరలక్ష్మి, జి.ఈశ్వరమ్మ, డి.వి.వి నాగలక్ష్మి, స్కూల్ చైర్మన్ ఎమ్. చిన్నారావు యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్. రాంబాబు గ్రామ పెద్ద ఎస్. చిన్నప్ప, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అమ్మ లాంటిది ప్రభుత్వ పాఠశాల

### -తల్లిదండ్రులు, పెద్దలు ప్రభుత్వ పాఠశాలల అబివృద్ధికి సహకరించాలి

### -ప్రభుత్వ పాఠశాల అభివృద్దే సమాజాభివృద్ది






**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలలు అమ్మ లాంటివని విద్యార్థి అభ్యసనా నికి,అభివృద్ధికి, నిధులు విలు వలకు, సంస్కృతికి పట్టు కొ మ్మలని విద్యార్థులను లాలించి,ప్రేమించి సమాజంలో విలువున్న మనిషిగా తీర్చిదిద్దేవి ప్రభుత్వ పాఠశాలలు అని ఆంగ్ల భాష బోధన పాఠశాల సహాయకు లు,ఏపీటీఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నాయుడువలస పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటి వైస్ చైర్మన్ జలిగాపు తిరుపతమ్మ అధ్యక్షతనలో ప్రధానోపాధ్యాయులు వేణు ఆధ్వర్యం లో గురువారం మెగా పీటీఎం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులు కోలాటం ప్రదర్శన చేస్తూ తల్లి తండ్రులను ,పెద్దలను పాఠశాలకు ఆహ్వానిస్తూ స్వాగతం పలికారు. అనంతరం తరగతులు వారిగా పిల్లలు వారి తల్లి దండ్రులతో ప్రత్యేక సమావేశం ఉపాధ్యాయులు నిర్వహించి విద్యార్థుల విద్యా స్థితిని , ప్రవర్తనలను విద్యాభివృద్ధికి తీసు కోవలసిన చర్యలు పై చర్చించారు. ఆనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జె సి రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల మనుగడ, విద్యార్థుల ప్రవేశాలు ఇబ్బందిగా మారుతున్న నేటి పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు సహకారం ఎంతో అవసరం ఉందని అన్నారు. ప్రయివేటు పాఠశాలలు విద్యా వ్యాపార కేంద్రాలని, ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థి మూర్తిమత్వ కేంద్రాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థికి ప్రభుత్వం అన్నిరకా ల సౌకర్యాలు,వస తులు ఉచితంగా కల్పిస్తుందని అన్నారు,పూర్తి బోధనా అనుభవం కలిగిన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు గ్రామీణ ప్రాంతాల్లో ఒకరిని చూసి ఒకరు వేలం వెర్రిగా ప్రయివే ట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నా రు గాని విద్యా సామ ర్థ్యాలు ఏమేరకు సాధిస్తున్నారో తల్లి దండ్రులు తెలుసుకో లేక పోతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసుకున్న సమాజం ఖచ్చితంగా అభివృద్ధి బాటలో పురోగామి చెందు తుందని అన్నారు. తల్లిదండ్రులు పాఠశాలలను సందర్శిస్తూ పిల్లల ప్రవర్తన ,విద్యా స్థాయి తెలుసుకుంటూ ఉండాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం సమన్వయంతో పిల్లలలో విద్యా వికాసం చెందుతుందన్నారు. గ్రామ పెద్దలు సింహాచలం, అప్పన్న,రవిశంకర్ లు మాట్లాడారు. బాల బాలికలతో తల్లికి వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థి రోహిత్ ఇచ్చిన డ్రగ్ వద్దు బ్రో సందేశం, విద్యార్థులు చందు, నవీన్, అభి లు ఇచ్చిన ఇంటర్ నెట్, సెల్ ఫోన్ వాడకంపై విద్యార్థు లకు కలిగే నష్టాలు, వాటి పర్యవసానాలు పై ఇచ్చిన సందేశాలు ఆకట్టుకున్నాయి. అనంతరం సహపంక్తి భోజనాలు నిర్వహిం చారు. ఈ కార్యక్ర మంలో యోగిత, రూపావతి,తాత బాబు, చిన్నంనాయుడు, ఉపాధ్యాయులు జగదీశ్వరి, రాజమ్మ, కృష్ణంనాయుడు, వెంకటరమణ, తల్లిదండ్రులు,పెద్దలు పాల్గొన్నారు..

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. స్వర్ణాంధ్ర పి-4 ఫౌండేషన్, పాజిటివ్ పబ్లిక్ పెరసప్షన్, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, వివిధ సంక్షేమ వసతి గృహాల నిర్వహణ తదితర అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రానున్న నాలుగు నెలల కాలం పూర్తి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రభల కుండా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. తాగునీటి నాణ్యతను పరిశీలించాలని అన్నారు. ఆస్పత్రులకు చికిత్సకు వస్తున్న వారి ద్వారా ప్రబలుతున్న వ్యాధులను గుర్తించాలని ఆయన సూచించారు. వసతి గృహాల్లో ఆహార నాణ్యత, అడ్మిషన్ల పట్ల సమీక్ష జరుగుతుండాలని ఆయన అన్నారు. జిల్లాల్లో మంజూరు చేసిన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆయన చెప్పారు. వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా శిథిలావస్థలో ఉన్న వంతెనలు, భవనాలను గుర్తించాలని,వాటి వినియోగాన్ని దూరంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయుటకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించుటకు ఏర్పాటు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి ధర్మచంద్రా రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ భాస్కరరావు, ఆర్ బి ఎస్ కె ప్రాజెక్టు అధికారి డా టి జగన్మోహనరావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఇ అప్పన్న, జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా.టి కనకదుర్గ, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎన్. కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# గడిగుజ్జిలో ఘనంగా మెగాపేరేంట్ టీచర్ మీటింగ్



**సీతంపేట జూలై 10(ఎల్లో సింగం)**

సీతంపేట మండలంలోని గడిగుజ్జిజి పి ఎస్ పాఠశాల నందు గురువారం మెగాపేరేంట్ టీచర్ మీటింగ్ 2.0కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగాపాల్గొన్న గ్రామ మాజీ ఎంపిటిసిసభ్యులు మండంగి ప్రకాశం మాట్లాడుతూ పిల్లల చదువు పట్లతల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధవహించాలని వారి యొక్క పూర్తిఅభివృద్ధికి పాఠశాలలో ఉపాధ్యాయులకు సహకరించాలనివారు సూచించారు. ఈ కార్యక్రమంలో మరో అతిథిగా పాల్గొన్నపోల్ల సచివాలయం డి ఎ మండంగి రామినాయుడుమాట్లాడుతూ విద్యార్థి దశనుండేక్రమశిక్షణ అలవాటు చేసుకొనిజీవితంలో ఉన్నత స్థాయికివిద్యార్థులు ఎదగాలని అన్నారు. విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందినవిజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు ఆరిక సుందరరావు పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ మండంగి శివకుమార్ స్వర్ణ సర్పంచ్ బిడ్డిక అప్పారావు యూనిట్ ఇంచార్జీ యం మోహన్ కుమార్ విద్యార్థులు తల్లిదండ్రులు మరియు గ్రామ యువత పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే చిత్తూరు అభివృద్ధి సాధ్యం

**-చిత్తూరు కార్పోరేషన్ రూపురేఖలను మారుస్తాం**

**-అంతర్జాతీయ ప్రమాణాలతో జిల్లా కేంద్రాన్ని తీర్చిదిద్దుతాం**

**-చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

చిత్తూరు జులై 10/ఎల్లో సింగం

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ అన్నారు చిత్తూరు కార్పోరేషన్ రూపురేఖలను మార్చడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని వారు తెలిపారు. జిల్లా కేంద్రమైన చిత్తూరును అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దడమే తమ ముందున్న లక్ష్యమని ఉద్ఘాటించారుచిత్తూరు నియోజకవర్గం అభివృద్దే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ చిత్తూరు నగరంలో ప్రధాన రహదారుల విస్తరణ పనులపై దృష్టి సారించారు ఇందులో భాగంగా గురువారం నగరంలోని ఏపీఎస్ఆర్టీసీ భాస్కర హొటల్ సమీప రోడ్డెన చిత్తూరు రహదారి మార్గాల విస్తరణ పనులకు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్



మోహన్ మీడియాతో మాట్లాడారు.ఏ ప్రాంతమైన రోడ్లు అభివృద్ధి చెందినప్పుడే అది ప్రగతి పథంలో దూసుకెళ్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పిన విషయాలను ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో చిత్తూరు సర్వతో ముఖాభివృద్ధే.. తమ ప్రధమ కర్తవ్యంగాగుర్తెరిగి.అహర్నిశలు శ్రమిస్తున్నట్టు ఎంపీ, ఎమ్మెల్యే చెప్పారు ఈ భూమి పూజ కార్యక్రమంలో నగర మేయర్ కుమారి అముద, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టీడీపీ సీనియర్ నేతలు కాజూరు బాలాజీ, త్యాగరాజు, యువరాజుల నాయుడు, మాజీ కార్పొరేటర్ ఆనంద్ బాబు,కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# ఇఇ గా రఘు భాధ్యతలు స్వీకరణ



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :

ఏపీఈపీడీసీఎల్ బొబ్బిలి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆపరేషన్ బొబ్బిలి కి బి.రఘు గురువారం భాధ్యతలు స్వీకరించారు. ఈయన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఎమ్ ఆర్ టి) గా వెస్ట్ గోదావరి లో పనిచేస్తూ బొబ్బిలి బదిలీ పై వచ్చినట్లు ఆయన తెలిపారు.

# ఫోటో జర్నలిస్ట్ శివ కుమార్ ను పరామర్శించిన చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు

**ప్రభుత్వం అండగా ఉంటుందని శివకుమార్ కు భరోసానిచ్చిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు**

**దాడి ఘటనకు బాధ్యులైన వారి పై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించిన ఎంపి దగ్గుమళ్ళ**

చిత్తూరు జూలై 10/ఎల్లో సింగం

మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి బంగారుపాలెం పర్యటన నేపథ్యంలో దాడికి గురై తీవ్రంగా గాయపడి చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఫోటో జర్నలిస్ట్ శివకుమార్ను గురువారం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పరామర్శించారు. దాడి ఘటనకు సంబంధించిన వివరాలను శివకుమార్ ను అడిగి తెలుసుకున్న చిత్తూరు ఎంపీదగ్గుమళ్ళప్రసాదరావుఫోటో జర్నలిస్ట్ కు అందుతున్న వైద్యసేవల గురించి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పాత్రికేయుడు శివకుమార్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అన్ని రకాల



ఆదుకుంటుందని భరోసానిచ్చారు అదే సమయంలో శివకుమార్ పై దాడి పాల్పడ్డ వారిని గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకునే విషయంలో కూటమి ప్రభుత్వం ఏమాత్రం వెనుకాడదన్నారు. అంతేకాకుండా ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు చేపడుతుందని ఎంపీ తెలిపారు.

# మీడియా సిబ్బందిపై దాడి హేయమైన చర్య దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి



చిత్తూరు/జూలై 10/ఎల్లో సింగం

బంగారుపాళ్యంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శివకుమార్ పై వైసీపీ కార్యకర్తలు జరిపిన దాడి పిరికిపందల చర్య చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఫోటోగ్రాఫర్ శివకుమార్ ను పరామర్శించి ధైర్యంగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఫోటోగ్రాఫర్ శివకుమార్ ను పరామర్శించి ధైర్యంగాఉండాలని తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అక్కడ ఉన్న వైద్యులకు శివకుమార్ మెరుగైన వైద్యం అందించాలని కోరిన ఎమ్మెల్యే

# కూటమి ప్రభుత్వ సూపరిపాలనతో పల్లె ప్రాంతాలు ప్రశాంతంగా ఉన్నాయి

**- ఏపీ సీఎం చంద్రబాబు పాలనా దక్షతను ప్రజలు మెచ్చుకుంటున్నారు**

**- సూపర్ సిక్స్ పథకాల అమలు పై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది**

**-సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్**

జీడీ నెల్లూరు (చిత్తూరు) జూలై 10/ఎల్లో సింగం

కూటమి ప్రభుత్వ సూపరిపాలనతో పల్లె ప్రాంతాలు ప్రశాంతంగా ఉన్నాయని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ థామస్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి పాలనా దక్షతను ప్రజలు మెచ్చుకుంటున్నారనీ వారు తెలిపారు అంతేకాకుండా సూపర్ సిక్స్ పథకాల అమలు పై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారుగంగాధర నెల్లూరు నియోజకవర్గం ఎస్ ఆర్ పురం మండలం, కటిక పల్లెలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం పార్టీకార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పాల్గొన్నారు అంతకు ముందు కటిక పల్లెకు చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు ఎస్. ఆర్. పురం మండలాధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు నేతృత్వంలో టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాజశేఖర్ నాయుడు , మండల ఉపాధ్యక్షులు నిరంజన్ రెడ్డి, కటిక పల్లి మాజీ సర్పంచులు బాబు నాయుడు, బుజ్జి ,మాజీ ఎంపీటీసీలు వేమా నాయుడు, కే.యం.రవి, తెలుగు యువత జిల్లా కార్యదర్శి శేఖర్, బి.సి.సెల్ అధ్యక్షుడు హేమాద్రి యాదవ్,టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు సి.జీవన్ రెడ్డి టీడీపీ నేతలు త్యాగరాజుల నాయుడు,మాధవ నాయుడు ,బాలాజీ నాయుడు ధనుంజయ నాయుడు కూటమి నాయకులు కార్యకర్తలు మంగళ వాయిద్యాలు బాణాసంచా గజమాలలతో ఘనంగా స్వాగతం పలికగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు

అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కూటమి శ్రేణులతో కలిసి సుపరిపాలాలు తొలి అడుగు, ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు కటికపల్లెలోని ప్రతి గడప కెళ్ళి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను పంచుతూ ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల అమలు తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు.అలాగే స్థానికంగా నెలకొన్న సమస్యలను తక్షణం అక్కడికక్కడే పరిష్కరిస్తూ ముందుకు సాగారు అవ్వా తాతలు ప్రత్యేకప్రతిభావంతులు ఒంటరి మహిళలు కిడ్నీ బాధితులు, డప్పు కళాకారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు సక్రమంగా అందజేస్తున్నారా లేదా అన్న విషయాన్ని వారినే స్వయంగా అడిగి తెలుసుకున్నారు అవ్వలతో కూర్చొని కూటమి ప్రభుత్వం పని తీరు ఎలా పనిచేస్తుంద ఏమైనా లోపాలున్నాయా అని ఆ వయోవృద్ధులను అడగగా అందుకు వారు సంతృప్తి వ్యక్తం చేశారు మళ్ళీ మాకు ఏపీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రావాలని కోరుకున్నారుఅనంతరం ఎంపీ దగ్గుమళ్ళ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ ఏడాది పాలనలో తాము చేసిన పనులు ప్రజలకు ఏ మేరకు దోహదపడ్డాయో అన్న విషయాలను స్వయంగా తెలుసుకోవడంఆనందంగా



ఉందన్నారుప్రజలు కూడా తమకు ఇస్తున్న గౌరవాన్ని బాధ్యతగా భావిస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజల ఆశీస్సులతో ప్రజల ఆశయాలకు అనుగుణంగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ గంగాధర నెల్లూరు నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి చేస్తామని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి సీనియర్ నేత,రిటైర్డ్ ఎస్పి స్వామి, పెనుమూరు మండలం మండలాధ్యక్షులు రుద్రయ్య నాయుడు, జీడి నెల్లూరు మండలం మండలాధ్యక్షులు స్వామి దాస్, కార్వేటి నగరం మండలం మండలాధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్ వెదురు కుప్పంమండలంమండలాధ్యక్షులు లోకనాథ రెడ్డి టిడిపి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి ఇందిరమ్మ, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణ

నియోజకవర్గ యువత అధ్యక్షులు కిషన్ చంద్ కూటమి నాయకులు రెడ్డెప్ప కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గరుడ సేవా కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్



**నందిగామ పల్లగిరి ఎల్లో సింగం**

కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో కోవెలమూడి వెంకటేశ్వరరావు దంపతులు నిర్వహించిన గరుడ సేవా కార్యక్రమంలో కూటమి నేతలతో కలసి పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి

## మెగా పేరెంట్స్ డే

### వ్యాస(గురు)పూర్ణిమ పిల్లలకు మొదటి గురువులు తల్లి తండ్రులు




**చందాపురం ఎల్లో సింగం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు , ఎడ్యుకేషన్ మినిస్టర్ నారా లోకేష్ బాబు , కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రవేశ పెట్టి నటువంటి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కార్యక్రమం చందాపురం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల లో పాల్గొన్న తల్లిదండ్రులు గ్రామ నాయకులు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ కార్యక్రమాల్లో టీడీపీ నాయకుడు ఉన్నం అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ని ఉద్దేశిస్తూ ఎంతో ఉన్నత విద్యను అభ్యసించి దశాబ్ద కాలం పాటు రాజకీయ రంగంలో ఎన్నో ఒడి దుడుకులు తట్టుకుంటూ ప్రజాసేవలో అనునిత్యం భాగస్వామి అయి ఉండి తన తండ్రి గారైన స్వర్గీయ తంగిరాల ప్రభాకర్ రావు ఆశయ సాధనలో భాగంగా ఇటీవల కాలంలో లా సెట్ ఎగ్జామ్ రాసి ఉత్తీర్ణత స్కోర్ చేసి ఇప్పటికీ ఎప్పటికీ నేటి విద్యార్థినీ విద్యార్థులకు స్ఫూర్తి తీసుకుంటూ ముందు కెళ్దాం అని తెలియజేశారు.

ఈ కార్యక్రమములో విద్యా కమిటీ చైర్మన్ యద్దనపూడి వెంకయ్య గ్రామ పెద్దలు ఉన్నం అప్పారావు మన్యం వేణు రాము వెంకటేశ్వరరావు నాగేశ్వరరావు కోటేశ్వరరావు రాములు కొలగాని మహేష్ పాల్గొన్నారు

## పండుగలా మెగా పేరెంట్స్ మీటింగ్

**కుప్పం టౌన్: జూలై 10/(ఏలో సింగం)**



ప్రభుత్వ ఆదేశాల మేరకు కుప్పం పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ ఉర్దూ ఉన్నత పాఠశాలల్లో గురువారం మెగా పేరెంట్స్ మీటింగ్ పండుగ వాతావరణంలో నిర్వహించడం జరిగిందని పాఠశాల హెడ్మాస్టర్ మోహన్ సింగ్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీడీపీ కుప్పం నియోజకవర్గ మైనార్టీ విభాగ అధ్యక్షులు జాకీర్, పాఠశాల చైర్మన్ అల్లా బగష్, వైస్ చైర్మన్ రియాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలను వివరించారు, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దడంలో గురువులదే బాధ్యత

**కుప్పం: జూలై 10/(ఎల్లో సింగం)**

కుప్పం మున్సిపల్ పరిధిలో కేజీబీవీ ప్రాంగణంలో నిర్వహించిన మెగా డిఎస్ పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ ప్రిన్సిపల్ ఎం విజయలక్ష్మి ప్రకటన విద్యార్థుల తల్లిదండ్రుల పిలుపునిచ్చి ఈరోజు కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దెల మాకు మీ సపోర్ట్ ఎంతో అవసరం మా వంతు అనే విధాలుగా విద్యార్థులకు మా పిల్లలతో సమానమై అన్ని విధాలుగా మా కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నాము మాపై ఎలాంటి అపోహలు ఉన్న నిర్విరామంగా మమ్మల్ని ప్రశ్నించే అధికారం మీకు ఉంది మీ ద్వారా తెలుసుకున్న విషయాలను సరిదిద్దుకొనేలా మీ పిల్లల బంగారు భవిష్యత్తును ముందుకు తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటాం మీ పిల్లలను మా వద్ద విడిచి మాకు మీ హెూదాని కల్పించిన మీ నమ్మకాన్ని ఎన్నటికీ నిరాశపర్చకుండా మా కర్తవ్యాన్ని నిర్వహిస్తామని మేము ప్రమాణం చేస్తున్నాం. ఈరోజు కార్యక్రమంలో నిర్వహించిన పలు కార్యక్రమాలు పాల్గొని మా ఆహ్వానాన్ని మన్నించి ఇక్కడికి మాతో కలిసి అన్ని విధాలుగా మీ సమయాన్ని కేటాయించినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తూ నాము కేజీబీవీకి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పరమసముద్రం గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులకు మా ప్రత్యేక ధన్యవాదములు ప్రతాప్ సింహ స్వామి మురుగేష్ తెలుగుదేశం కార్యకర్తలు మాట్లాడుతూ గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వర తస్మై శ్రీ గురవే నమః గురు పౌర్ణమి సందర్భంగా ఈరోజు గురువులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తూ పిల్లలకు అన్ని విధాలుగా నీ అమూల్యమైన విద్యను తమతో సమానంగా సమాజంలో వారికి ఓ గుర్తింపు రావాలని మీ ప్రయత్నం పచ్చని చెట్టు 10 మందికి నీడనిస్తుంది ఒక ఊట బావి కొన్ని వందల మంది దాహం తీరుస్తుంది ఒక్క గురువులు మాత్రమే వంద మందికి సమానంగా తమ విద్యను పంచి పెడుతూ వారికి అన్ని విధాలుగా సమాజంలో ఓ గుర్తింపు తీసుకు




రావాలని వారి తపన తమ వద్ద పాఠాలు నేర్చుకున్న విద్యార్థులు తమతో ఒక ప్రశంస పత్రం అందుకున్న రోజు వారి కళ్ళల్లో ఓ మెరుపు చూసి మురిసిపోయే వారి ఆ గురువులు వారికి శతకోటి వందనాలు తెలియజేస్తూ మెగా పేరెంట్స్ డే కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించిన కేజీబీవీ గురువులు విద్యార్థులు తలులు దిగ్విజయంగా నిర్వహించారు

# చంద్రగిరిలో శరవేగంగా క్రీడా వికాస్ కేంద్రం (ఇండోర్ స్టేడియం) పనులు

**-హర్షం వ్యక్తం చేస్తున్న చంద్రగిరి పట్టణ ప్రజలు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు**

**-అంకితభావంతో కృషి చేస్తున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కృతజ్ఞతలు తెలుపుకున్న ప్రజలు**



**చంద్రగిరి జులై 10/ఎల్లో సింగం**

పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ. 1.53 కోట్లతో మంజూరైన క్రీడా వికాస్ కేంద్రం (ఇండోర్ స్టేడియం) పునఃనిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి ఈ పనుల పురోగతి పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఈ క్రీడా వికాస్ కేంద్రం నిర్మాణం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి ఊపందుకుంది భూమిపూజతో పనులు ప్రారంభం కాగా ప్రస్తుతం నిర్మాణ పనులు చకచకా సాగుతున్నాయి అధునాతన ఇండోర్ స్టేడియం అందుబాటులోకి వస్తే యువ క్రీడాకారులకు ఎంతో మేలు జరుగుతుందని చంద్రగిరి క్రీడా రంగంలో మరింత ముందుకు దూసుకెళ్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారుప్రజల సంక్షేమం నియోజకవర్గ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రామచంద్రపురం మండలం కుప్పంబాదురు పాఠశాలల పీ.టీ.ఎం కు హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని

**- కుప్పంబాదురుకు విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని ఘన స్వాగతం పలికిన మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు.**

**- జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ గీతాన్ని ఆలపించి పీ.టీ.ఎం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**-తల్లికి వందనం కార్యక్రమంలో విద్యార్థులను ఆశీర్వదించిన తల్లితండ్రులు.**

**చంద్రగిరి జులై 10/ఎల్లో సింగం**



అనంతరం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యా శాఖను మంత్రి నారా లోకేష్ తీసుకోవడం జరిగింది.విద్య వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకువచ్చిన మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అగ్రస్థానం లో నిలబెట్టాలని ముక్య ఉద్దేశం తో మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థను తీసుకోవడం జరిగింది.కుప్పం బాదురు పాఠశాలలో 245 మంది విద్యార్థులు చదువుచుండగా 216 మందికి తల్లికి వందనం రావడం జరిగింది అని తెలిపిన ఎమ్మెల్యే.మిగిలిన వారికి అతి త్వరలోనే తల్లుల ఖాతాలో తల్లికి వందనం వస్తుంది అని తెలిపిన ఎమ్మెల్యే.గతం విద్యార్థులకు నాసిరకం బట్టలు పంపిణీ చేసిన వైసిపి పాలకులు దాన్ని దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే నాణ్యతతో కూడిన బట్టలను విద్యార్థులకు అందించడం జరిగింది అని తెలిపిన ఎమ్మెల్యే. కుప్పంబాదురు పాఠశాలలో చదివే విద్యార్థులకు ముఖ్య విజ్ఞప్తి ఉపాద్యాయులు చెప్పిన విధంగా చదివి పాఠశాలకు, తల్లితండులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు పిలుపు నిచ్చిన ఎమ్మెల్యే. అనంతరం పాఠశాలలో విద్యార్థి తల్లిదండ్రులకు నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ప్రధానం చేసిన ఎమ్మెల్యే అనంతరం పాఠశాలలో విద్యార్థులతో ఫోటోలు దిగి కొద్దిసేపు ముచ్చటించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకంలో భాగంగా పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు కమిటీ సభ్యులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే విద్యార్థులకు పెట్టే భోజనంలో నాణ్యత లోపం లేకుండా జాగ్రత్తలు పాటించాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పి4 పథకంలో ప్రవాసాంధ్రులు భాగస్వామ్యం అవ్వాలి. ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య

## ఉత్తర అమెరికా సంఘం ఆధ్వర్యంలో జరిగిన 24 వ తానా సభల్లో పాల్గొన్న తంగిరాల సౌమ్య

నందిగామ ఎల్లో సింగం

చంద్రబాబు విజన్ 2020 ను అందిపుచ్చుకున్న మీరు అందరూ ఈరోజు విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉంటూ జన్మభూమి మీద మమకారాన్ని చూపిస్తూ పుట్టిన గ్రామ అభివృద్ధికి మీరు చేస్తున్న సహాయాలు అభినందనీయం ముఖ్యంగా చంద్రబాబు అరెస్టు సమయంలో విదేశాల్లో ఉన్న మీరు ఇక్కడ ఉన్న కఠినమైన నియమ నిబంధనలు అనుసరిస్తూ తెలిపిన సంఘీభావం మాలాంటి వారికి స్ఫూర్తిని ఇచ్చింది తెలుగువారు అందరూ అభివృద్ధి చెందాలని విదేశాల్లో ఉన్న యువకులు తమ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సంకల్పంతో 2013 లో ప్రారంభించిన ఈ తానా సంస్థ గత 12 ఏళ్లలో చేసిన కార్యక్రమాలు అభినందనీయంముఖ్యంగా మా నియోజకవర్గంలోకరోనా సమయంలో అనేక గ్రామాల్లో తానా సభ్యులు సొంత నిధులతో కూరగాయలు పంపిణీ చేశారు 2016 లో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి వాళ్ళతో కలిసి తానా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 2%ఎ% ర్యాలీ అనంతరం నిర్వహించిన




హెల్త్ క్యాంప్ నిర్వహించారు2021 ఆగస్టు 31 న నందిగామ దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్ నందు ఆక్సిజన్ కాన్సంట్రేటర్ల పంపిణీ చేశారు2024 ఫిబ్రవరి లో తానా ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 100 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసి వారికి ఆర్థికంగా ఎదగడానికి అవకాశాలు కల్పించారుఅంతే కాదు దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణి, రైతులకు పంటలు కాపాడుకునేందుకు ఉచితంగా పట్టాల పంపిణీ , పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ ల పంపిణీ ఇటువంటి ఎన్నో కార్యక్రమాలు తానా వారి ఆధ్వర్యంలో మా నియోజకవర్గంలో నిర్వహించిన ప్రతి ఒక్క తానా మరియు తెలుగుదేశం కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు4 వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు దగ్గర నుండి విధ్వంసమైన రాష్ట్రాన్ని సరిదిద్దుతూ ప్రజలకి ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా అమలు చేయడానికి అలుపెరగకుండా రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారు చంద్రబాబు నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ గ్రామాలను అభివృద్ధి చేసే కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేశారు. నేడు పి 4 పథకం ద్వారా పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నారు వారికి సహాయ సహకారాలు అందించాల్సిన బాధ్యత మనమీద ఉంది. ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన తానా సభ్యులకు అందరికీ పేరుపేరున ధన్యవాదాలు

# ఘనంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర జన్మదిన వేడుకలు..

## మెగా రక్తదాన, వైద్య శిబిరాలు నిర్వహించిన అభిమానులు

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి

పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర జన్మదిన వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. వేలాది మంది అభిమానులు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తెలుగు మహిళలు పాల్గొని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్వతీపురం రాయల్ కన్వెన్షన్ లో జరిగిన వేడుకల్లో బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సహా పలువురు ప్రముఖులు విజయ్ చంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారులు,పట్టణ ప్రముఖులు అక్కడికి చేరుకుని అభినందనలతో ముంచెత్తారు. అభిమానులు కేరింతలు సందడి మధ్య ఎమ్మెల్యే భారీ కేకును కత్తిరించి పంపిణీ చేశారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సందడి చేసిన విజయ్ చంద్ర అభిమానులు పార్వతీపురం పట్టణమంతా ఫ్లెక్సీలతో అలంకరించారు. అంతకుముందు మెగా రక్తదాన, వైద్య శిబిరాలను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ప్రారంభించగా పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొని రక్తదానం చేశారు. అలాగే ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర జన్మదినం సందర్భం గా నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ప్రముఖ వైద్య నిపుణులు



శిబిరంలో పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. రోగులకు వైద్య, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయ్ చంద్ర నీతికి, నిజాయితీకి, పనితనానికి నిలువెత్తు నిదర్శనమని, నిరంతరం ప్రజల కోసం పరితపిస్తూ ఉంటారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు భాగస్వామ్యంతో విద్యాప్రమాణాల మెరుగు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

సీతంపేట జూలై 10(ఎల్లో సింగం)



రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టినపేరెంట్ టీచర్ మీట్ లో భాగంగాపాలకొండ నియోజకవర్గం పరిధిలో గలసీతంపేట మండలం కేంద్రంలో స్థానిక కేజీబీవీ బాలికల పాఠశాల లో గురువారం మెగా పేరెంట్ టీచర్ మీట్ లను ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఐటిడిఎ అధికారుల ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రభుత్వపాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు, తల్లి దండ్రుల భాగస్వామ్యంపెంచేందుకు దోహద పడు తుందనిఎమ్మెల్యే జయకృష్ణ పేర్కొన్నారు. విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈకార్యక్రమం ద్వారా ఉత్తమ ఫలితాలుసాధించవచ్చు అన్నారు. కూటమిప్రభుత్వంఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ వస్తోందని,తల్లికి వందనం పథకం విద్యార్థులకు వరం తల్లిదండ్రులకు మేలు చేకూరుస్తుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ పివో చిన్నబాబు అధికారులు పాఠశాల సిబ్బంది ఎ ఎంసి ఛైర్మన్ బిడ్డిక సంధ్యారాణి ఎంపిపి బిడ్డిక ఆదినారాయణ హిమరక పవన్ పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్దఎత్తునతల్లిదండ్రులుతదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం దిగ్విజయంగా నిర్వహించారు

కుప్పం: జూలై 10/(ఎల్లో సింగం)

కుప్పం మండల పరిధిలోని పున్నాగూరు ఉన్నతపాఠశాల హెచ్ఎం ఇంచార్జి సుభాషిణి, ఎస్ ఎం సి చైర్మన్ ఎంపీ ప్రకాష్ తేజస్విని అధ్యక్షతన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారిలి సూచనతో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గారు మరియు కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం సహకారంతో కుప్పం నియోజకవర్గం మల్లనూరు పంచాయతీ పొన్నంగూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాల లోని గురువారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో నిర్వహించడం జరిగిందిముఖ్య అతిథులుగా మల్లనూరు యూనిట్ ఇంచార్జ్ దాము కో ఇంచార్జ్ విభూషణ్ మాజీ 236 బూత్ ఇంచార్జ్ రాజ్ కుమార్ సంయుక్తంగా పాలుగోన్ని మాట్లాడుతూ విద్యతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మంత్రి శ్రీ నారా లోకేష్ గారు ఆలోచించి కార్పొరేట్ స్థాయిలో విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొచ్చారు.పాఠశాలలో విద్యార్థులు ఎలా చదువుతున్నారన్న విషయమై తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు పాఠశాల ఉపాధ్యాయులు వివరించాలి.ఈ ఆత్మీయ సమావేశంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ద్వారా విద్యార్థుల చదువుల్లో పురోగతి సాధ్యపడుతుందని ఎంతో ఉన్నత ఆశయంతో విద్యార్థులకు దృఢ సంకల్పంతో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. మరియు తల్లిదండ్రులకు ఆట పోటీలు నిర్వహిస్తూ బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల





కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామస్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

## కుప్పంలో ప్రభుత్వ వృత్తి విద్యా కళాశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం...

కుప్పం: జులై, 10 /(ఎల్లో సింగం)






కుప్పం జూనియర్ కళాశాలలో మెగా పిటియం 2.0 ను ఘనంగా నిర్వహి ఒచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కడ ప్రాజెక్టు ఆఫీసర్ వికాస్ మర్మత్ ఐఏయస్ , ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో అమలు చేస్తున్న మార్పులను వివరిస్తూ, పేద విద్యార్థుల విద్యాభ్యాసం కోసం ప్రభుత్వం అందించే సౌకర్యాలను తెలియజేసి, ముఖ్యంగా పేద కుటుంబంలో జన్మించి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారిని విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకొని, జీవితంలో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లల చదువులు గూర్చి ఉపాధ్యాయులతో చర్చించి సంతృప్తి చెందారు, ఇలాంటి చక్కని కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి స్వరణ్, అధ్యాపకులు జగదీష్ బాబు, రిటైర్డ్ సిరికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ ధనరాజ్, అధ్యాపకులు విద్యార్థులు తల్లిదండ్రులు దాతలు పూర్వ విద్యార్థులు. పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల అభివృద్ధికి కృషి-ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి

బొబ్బిలి గురుకుల పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు.గురువారం ఏపీ గురుకుల పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పిటి ఎమ్) 2.0 ఎమ్మెల్యే బేబినాయన పాల్గొన్నారు. సుదూర ప్రాంతాల నుంచి కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే బేబినాయన దత్తత తీసుకుని, దాని అభివృద్ధికై కృషి చేస్తున్నందుకు తమకు ఎంతో సంతోషంగా ఉందని, ఎమ్మెల్యే బేబినాయన కు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు తెంటు పార్వతి, కొర్లాపు రామారావు, తహసీల్దార్ ఎం.శ్రీను, పట్టణ సీఐ



కటకం సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత

## పేరెంట్స్, టీచర్స్ మెగా సమావేశంలో ఎమ్మెల్యే బేబినాయన





**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

బొబ్బిలి నియోజకవర్గం పరిధిలో గల బాడంగి మండలం గజరాయునివలస ప్రభుత్వ పాఠశాలలో గురువారం మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ 2.0 సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన, మాజీ ఎమ్మెల్యే,బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందన్నారు. డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో కిట్లు పంపిణీ, తల్లికి వందనం పథకంలో విద్యార్థి తల్లులకు 13 వేలు జమ చేయడం వంటి కార్యక్రమాలను వివరించారు. విద్యార్థులు ఉన్నతమైన స్థాయిలో రాణిస్తే భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధిస్తారన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆప్యాయత పలకరింపుతో పాఠశాల ప్రాంగణం ఉత్సాహంగా మారింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, బాడంగి మండలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం, బొబ్బిలి లో ఉన్న ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్(%ూవీ%) 2.0 లో గౌరవ ఎమ్మెల్యే గారు పాల్గొన్నారు. సుదూర ప్రాంతాల నుంచి కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ స్కూల్ ను ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన గారు దత్తత తీసుకుని, దాని అభివృద్ధికై కృషి చేస్తున్నందుకు తమకు ఎంతో సంతోషంగా ఉందని, ఎమ్మెల్యే గారికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీమతి తెంటు పార్వతి గారు, శ్రీ కొర్లాపు రామారావు గారు, ఎమ్మార్వో శ్రీ ఎం.శ్రీను గారు, పట్టణ సీఐ శ్రీ కె.సతీష్ కుమార్ గారు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వం ధ్యేయం....ఎమ్మెల్యే బేబినాయన

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వం ధ్యేయమని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన అన్నారు.గురువారం బాడంగి మండలం గజరాయునివలస గ్రామంలో ఎమ్మెల్యే బేబినాయన, బుడా చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం గడిచిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఎన్నికల సమయంలో తమ పార్టీ ఇచ్చిన హామీలను కొన్ని అమలు చేశామని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అన్నదాత సుఖీభవ కూడా అందిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో బాడంగి మండలం పార్టీ అధ్యక్షులు తెంటు రవి, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు , మాజీ ఎంపీపీ బొంతు త్రినాథ ,పెద్దపల్లి సర్పంచ్ ఆవు సత్యనారాయణ, ఎంపీటీసీ పాలవలస



గౌరు, గజరాయునివలస సర్పంచ్ తదితర నాయకులు, క్లస్టర్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై కమాండ్ కంట్రోల్ రూమ్

**- 9154970454 నంబరుతో కలెక్టరేట్‌లో ఏర్పాటు**
**- విష జ్వరాలు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు**
**- విప్రభావవంతంగా ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలు**
**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని.. ఇప్పటికే వివిధ శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చామని, 9154970454 నంబరుతో కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.మలేరియా, డెంగీ, డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యం, యాంటీ లార్వాల్ ఆపరేషన్స్, ఫాగింగ్, ఓవర్‌హెడ్ ట్యాంకుల క్లీనింగ్ అండ్ క్లోరినేషన్, ఆసుపత్రుల్లో వైద్య సేవలు, ఇంటింటి ఫీవర్ సర్వే తదితరాలపై క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేశామని, ముందు జాగ్రత్త చర్యలకు మార్గనిర్దేశం చేసినట్లు వివరించారు. సీజనల్ వ్యాధులు, విష జ్వరాల నివారణ, నియంత్రణపై వివిధ శాఖల అధికారుల మధ్య పటిష్ట సమన్వయం, సమాచార మార్పిడి, తక్షణ స్పందనకు వీలుగా కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంట్రోల్ రూమ్‌కు చేరిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి ప్రత్యేక బృందాలకు అందించి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ప్రజలతో పాటు అధికారులు, సిబ్బంది ఎవరైనా సీజనల్ వ్యాధులకు సంబంధించిన సమాచారాన్ని కంట్రోల్ రూమ్‌కు తెలియజేయవచ్చని, సరైన సమాచారాన్ని అందించి వ్యాధుల కట్టడిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 11వ తేదీ శుక్రవారం ఫ్రైడే - డ్రైడే కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని అన్ని నియోజకవర్గాల ప్రత్యేక అధికారులకు సూచించినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# అన్ని దానాలలో విద్యాదానం మిన్న అన్న చల్లగుళ్ళ శోభనాద్రి

**ముదినేపలిఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి::::**

ఏలూరు జిల్లాముదినేపల్లి::::: అన్ని దానాలలో విద్యాదానం మిన్న అన్న చల్లగుళ్ళ శోభనాద్రి చౌదరి చంద్రన్న ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చల్లగుళ్ళ శోభనాద్రి చౌదరి మాట్లాడుతూ 1957 సంవత్సరంలో ఈదర శోభనాద్రి చౌదరి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను నాతండ్రి నాగమల్లేశ్వర చౌదరి ఐదు ఎకరాల విస్తీర్ణం గల భూమిలొ ఉన్నత విద్యను అభ్యసించి చిన్నారులు గౌరవంగా జీవించాలనే సంకల్పంతో పాఠశాల స్థాపించారని నాటినుండి నేటి వరకు చుట్టుపక్కల ఎనిమిది గ్రామాల ప్రజలు ఉన్నత విద్యలను అభ్యసించి ప్రభుత్వ ప్రైవేటు వ్యాపార రంగాలలో ఉన్నతంగా జీవిస్తున్నారని రానున్న రోజుల్లో విద్యార్థిని విద్యార్థులకు స్కూలు నిమిత్తం అవసరమగు, చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలు చేయిస్తామని,తల్లిదండ్రులు తమ తమ పిల్లలుని ప్రతిరోజు స్కూలుకు పంపించి ఉన్నత విద్య ద్వారా సంఘంలో గౌరవంగా ఉన్నతలుగా జీవించటానికి కంకణం కట్టుకొని ముందుకు నడవాల అన్నారు,మన స్కూల్లో బాగా చదువుకుని, మన స్కూలుకి పేరు తెచ్చినచో స్కూల్ ఫస్టు, మండలం ఫస్టు వచ్చిన మన స్కూల్ విద్యార్థుని, విద్యార్థులకు పాతికవేల రూపాయలు పారితోషకాన్ని అందిస్తామని,ప్రతి ఒక్కరూ పోటీపడి చదివి మంచి పేరు తేవాలని తెలియజేశారు. రిటైర్డ్ డైట్ కాలేజీ ప్రిన్సిపల్ గన్నమనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వారి చిన్ననాటి స్మృతులుగా చదువుకునే రోజుల్లో తమ తల్లిదండ్రులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి చదువు చెప్పించారని చదువుకునే ప్రతి విద్యార్థిని,విద్యార్థికి,చదువు పట్ల ఏకాగ్రత జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని సంకల్పం ఉండాలని తెలియజేశారు,2024-25 వ సంవత్సరంలో 500 మార్కులకు పైబడి వచ్చిన ముగ్గురు విద్యార్థిని, విద్యార్థులకు తెలుగు టీచర్ ఒక్కొక్కరికి 10,,000 రూపాయలును వారి ఉన్నత చదువులకు గల అవసరాలకు ఆర్థిక సహాయాన్ని అందించి వారి ఎదుగుదలకు కృషి చేశారన్నారు సర్పంచ్ గంటా రాకేష్ మాట్లాడుతూవిద్యార్థినీ విద్యార్థులు ఉన్నత బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తమ బిడ్డల చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నేటి ప్రభుత్వం ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు తల్లికి వందనం ద్వారా ఆర్థిక సహాయము,డొక్కా సీతమ్మ అన్నదాన పథకం కింద నాణ్యమైన ఆహారము,ప్రతి గురువారము విద్యార్థిని, విద్యార్థుల ఆరోగ్య వైద్య పరీక్షలు,సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిషన్ ద్వారా పుస్తకాలు బ్యాగులు డ్రస్సు యూనిఫామ్ అన్ని అందిస్తున్నారని ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ విద్యార్థినీ, విద్యార్థులను భావి భారత పౌరులుగా తయారు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధగా తీసుకొని తమ,తమ,విద్యార్థినీ విద్యార్థులను స్కూలుకు పంపించేలా చూడాలని కోరారు అనంతరం విద్యార్థిని,విద్యార్థులు వారి మాత్రు మూర్తులకు కాళ్ళు కడిగి ఆశీర్వచనం తీసుకొన్నారు,యోగ డే తదితర కార్యక్రమాలలొ లో ప్రతిభను కనపరిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు, వివిధ శాఖ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు



